క్లుప్తంగా

న్యాయవాది మరణం తీరని లోటు



సంతాపం తెలుపుతున్న జడ్జి పాటిల్‌వసంత్

కొత్తగూడెంటౌన్: సీనియర్ న్యాయవాది రామగిరి పుల్లయ్య మరణం తీరని లోటని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. సోమవారం జిల్లా కోర్టు ఆవరణలోని లైబ్రరీహాల్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సంతాపసభకు జిల్లా జడ్జి పాటిల్ వసంత్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో లక్కినేని సత్యనారాయణ, జె.గోపికృష్ణ, భాగం మాధవరావు, కాసాని రమేశ్, మాల ప్రసాద్, ఉప్పు అరుణ్, చిన్నికృష్ణ, అడపాల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ డీఎం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, డీఎం రాజ్యలక్ష్మి

చుంచుపల్లి: కొత్తగూడెం డిపో మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన యు.రాజ్యలక్ష్మి సోమవారం జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన యాత్రదానం కార్యక్రమ వాల్‌పోస్టర్లను కలెక్టర్ చేత ఆవిష్కరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సిబ్బంది రవివర్మ, హనుమ, ఇస్సపల్లి శామ్యూల్ ఉన్నారు.

ప్రధాన ఆస్పత్రిలో వైద్యశిబిరం

కొత్తగూడెంఅర్బన్: సింగరేణి వ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాల్లో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ సఫాయి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం కూడా వైద్య శిబిరం కొనసాగుతుందని చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్‌రాజ్‌కుమార్ తెలిపారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉదయం 8 గంటల లోపు రావాలని సూచించారు.

రిజర్వేషన్లు ఖరారు

టేకులపల్లి: మండలానికి సంబంధించిన రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. ఎంపీపీ స్థానాన్ని ఎస్టీ మహిళకు రిజర్వు చేశారు. ఎస్టీ మహిళకు 5, ఎస్టీ జనరల్‌కు 6, యూఆర్‌కు 3 ఎంపీటీసీ స్థానాలు కేటాయించారు. 36 గ్రామ పంచాయతీలు ఉండగా.. సర్పంచ్ స్థానాలు ఎస్టీ మహిళకు 18, ఎస్టీ జనరల్‌కు 18 కేటాయించారు. ఎస్టీ మహిళకు తొమ్మిదోమైలుతండా, బర్లగూడెం, బేతంపూడి, బిల్లుడుతండా, బోడు, చంద్రుతండా, చింతలంక, చింతోనిచెలక, గంగారం, గొల్లపల్లి, కొత్తతండా(పి), మద్రాస్‌తండా, మేళ్ళమడుగు, ముత్యాలంపాడుక్రాస్‌రోడ్, పెట్రాంచెలక, రామచంద్రునిపేట, రోళ్ళపాడు, తావుర్యాతండా, ఎస్టీ జనరల్‌కు బద్దుతండా, చుక్కాలబోడు, దాసుతండా, గోలియాతండా, కిష్టారం, కొప్పురాయి, కొత్తతండా(జి), కోయగూడెం, కుంటల్ల, లచ్చగూడెం, మొక్కంపాడు, ప్రెగళ్ళపాడు, రాంపురం, శంభునిగూడెం, సులానగర్, టేకులపల్లి, తడికలపూడి, ఎర్రాయిగూడెంలను రిజర్వు చేశారు. మొత్తం 312 వార్డులు ఉండగా ఎస్టీ జనరల్‌కు 126, ఎస్టీ మహిళకు 125, యూఆర్ జనరల్‌కు 30, యూఆర్ మహిళకు 31 చొప్పున రిజర్వేషన్లు కేటాయించారు.

సుజాతనగర్‌లో..

మండలంలోని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. గతంలో మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా ఏడు గ్రామ పంచాయతీలు కొత్తగూడెం కార్పొరేషన్‌లో విలీనమయ్యాయి. మిగిలిన 13 గ్రామ పంచాయతీలను ఎస్టీలకు రిజర్వ్ చేశారు. అందులో ఆరింటిని ఎస్టీ మహిళలకు కేటాయించగా మిగిలిన ఏడు గ్రామ పంచాయతీలు ఎస్టీ జనరల్‌గా రిజర్వ్ అయ్యాయి. 2 ఇంక్‌లైన్, జామ్లాతండా, మాలబంజర, పాత అంజనాపురం, రాఘవాపురం, సర్వారం గ్రామ పంచాయతీలను ఎస్టీ మహిళలకు రిజర్వు చేశారు. బేతంపూడి, గరీబ్‌పేట, కోయగూడెం, కొత్త అంజనాపురం, సీతంపేట, సీతంపేట బంజర, సింగభూపాలెం గ్రామ పంచాయతీలను ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. ఇక జెడ్పీటీసీ స్థానం బీసీ జనరల్‌కు రిజర్వ్ కాగా, ఎంపీపీ స్థానాన్ని ఎస్టీ జనరల్ అభ్యర్థులకు కేటాయించారు. 13 గ్రామ పంచాయతీల పరిధిలో మహిళలు 7,311 మంది, పురుషులు 7,109 మంది ఇతరులు ఒక్కరితో కలుపుకొని మొత్తం 14,421 మంది ఓటర్లు ఉన్నారు. ఐదు ఎంపీటీసీ స్థానాల పరిధిలో 28 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. కాగా, గ్రామాల్లో ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు ఇప్పటినుంచే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ



సుజాతనగర్: బతుకమ్మలతో యువతులు



పాల్వంచరూరల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



టేకులపల్లి: బస్టాండ్ సెంటర్‌లో..



ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో..



జూలూరుపాడు: పాపకొల్లు గ్రామంలో..



కొత్తగూడెంటౌన్: ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు, డీఎస్పీ రెహమాన్

తొమ్మిది రోజులపాటు వైభవంగా సాగిన బతుకమ్మ వేడుకలు సోమవారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. మహిళలు, యువతులు ఆరో రోజు మినహా బతుకమ్మ ఉత్సవాలను ఆటపాటలతో కనులపండువగా జరుపుకున్నారు. ఇక చివరిరోజున ఉదయం నుంచే సందడి మొదలైంది. పలు రకాల పూలను సేకరించి, బతుకమ్మలను అందంగా పేర్చి, సాయంత్రం చెరువుల వద్దకు తీసుకెళ్లారు. బతుకమ్మ పాటలు పాడి, నృత్యాలు చేసి, వెళ్లిరా అంటూ నీటి వనరుల్లో నిమజ్జనం చేశారు. ప్రకృతిలోని పుష్పాలను ఆరాధించే.. ఈ ప్రాంతానికే పరిమితమైన బతుకమ్మ సంబురాలు ఈ ఏడాదికి ముగిశాయి. మళ్లీ వచ్చే ఏడాది కలుద్దామంటూ యువతులు, మహిళలు ఇళ్లకు చేరుకున్నారు.

-సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంటౌన్: బతుకమ్మలతో మహిళలు



ఇల్లెందు: వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లెందురూరల్: కొమరారం గ్రామంలో బతుకమ్మలతో వస్తున్న యువతులు



ఇల్లెందు: సింగరేణి మైదానంలో వేడుకలు ప్రారంభిస్తున్న జీఎం కృష్ణయ్య, సేవా అధ్యక్షురాలు రమ



కొత్తగూడెంఅర్బన్: బతుకమ్మతో వృద్ధురాలు



ఇల్లెందురూరల్: బతుకమ్మలతో వస్తున్న మహిళలు



జూలూరుపాడు: బతుకమ్మ ఆడుతున్న దృశ్యం



కొత్తగూడెంటౌన్: బతుకమ్మతో కాపు సీతాలక్ష్మి



జూలూరుపాడు: వెంగన్నపాలెం టీచర్స్‌కాలనీలో..



బతుకమ్మతో యువతి, చిన్నారి



కొత్తగూడెంటౌన్: బతుకమ్మతో ఎస్‌ఐ రమాదేవి



సుజాతనగర్: నాయకులగూడెంలో రథంలో..



పాల్వంచరూరల్: యానంబైల్ గ్రామంలో..



టేకులపల్లి: బోడు గ్రామంలో..



టేకులపల్లి: బహుమతులు అందజేస్తున్న దృశ్యం



జూలూరుపాడు: బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు వెళుతున్న మహిళలు

రుద్రంపూర్‌లో ఏటీసీ ప్రారంభం



సింగరేణి (కొత్తగూడెం): ఏటీసీ ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

సింగరేణి(కొత్తగూడెం): వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలంలోని 4 ఇంక్‌లైన్‌లోని ప్రభుత్వ ఐటీఐలో అధునాతన సాంకేతిక కేంద్రాన్ని (ఏటీసీ) ఆయన ప్రారంభించి, మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల యువత, విద్యార్థులకు ఏటీసీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌కే సాబీర్‌పాషా, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జున్‌రావు, తోట రాజు, శోభన్‌బాబు, రాము, నర్మద పాల్గొన్నారు.

నిర్వహణ లోపంతో అసౌకర్యాలు..

చుంచుపల్లి: అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణ లోపంతోనే కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు అసౌకర్యాలకు నిలయంగా మారిందని, అధికారులు తీరు మార్చుకొని సౌకర్యాల మెరుగుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండుకు నిత్యం వేలాది మంది ప్రయాణికులు వచ్చి పోతుంటారని, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ లోపం, ఆవరణలో పారిశుద్ధ్య లోపం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. సిబ్బందిని వేధించడంపైనే దృష్టి సారిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, దీనిని సరి చేసుకోవాలని అధికారులకు సూచించారు.

నష్ట పరిహారం అందించండి..

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం కార్పొరేషన్ 29వ డివిజన్ న్యూగొల్లగూడెం ప్రాంతంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం పర్యటించారు. ఎనిమిదేళ్ల కిందట ప్రమాదం కారణంగా పక్షవాతానికి గురై మంచానికే పరిమితమైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జర్పుల రాంచందర్‌ను పరామర్శించారు. ఫోన్‌లో ఉన్నతాధికారులతో మాట్లాడి రాంచందర్ కుటుంబానికి నష్ట పరిహారంతోపాటు ప్రభుత్వ సహకారం అందించాలని సూచించారు.

సీపీఐలో చేరికలు

సుజాతనగర్ మండలంలోని సర్వారం, పాల్వంచ మండలం దంతెలబోర, చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లితండాలకు చెందిన 220 కుటుంబాలు ఆదివారం రాత్రి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా నేతృత్వంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో సీపీఐలో చేరారు. వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, నాయకులు రాంచందర్, బానోత్ గోవిందు, మన్నెం వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి గ్రౌండ్‌లో దసరా ఉత్సవాలు

ఇల్లెందు: పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో జమ్మి పూజ, రావణ వధ, మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. అక్టోబర్ 2న సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటలకు వరకు కార్యక్రమాలు సాగనుండగా.. మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డీఎస్పీ చంద్రభాను తదితరులు జేకే సింగరేణి మైదానాన్ని పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ టి.సురేశ్, సింగరేణి ఏరియా జీఎం జాన్‌ఆనంద్, మేనేజర్ అంకుషావలి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరీలను ఉపయోగించుకోవాలి



ఉద్యోగాలు సాధించిన వారితో వీరబాబు

కొత్తగూడెంఅర్బన్: గ్రంథాలయాలను ఉపయోగించుకొని కష్టపడి చదవాలని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు తెలిపారు. సోమవారం గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన వారిని సన్మానించి మాట్లాడారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కొన్నేళ్లుగా చదివి డీఎస్సీ రాసి ఆంధ్రాలో ఫిజికల్ డైరెక్టర్‌గా ఉద్యోగం సాధించిన సంతోష్, గ్రూప్–2 ఫలితాల్లో ఉపేంద్ర ఎస్‌ఐగా, భూక్యా రమేశ్ సెక్రటేరియట్ (ఏఎస్ఓ)గా, వెంగళరావు ఎక్సైజ్ ఆఫీసర్‌గా ఉద్యోగాలు సాధించారు. వారికి వీరబాబు శుభాకాంక్షలు తెలిపి, మాట్లాడారు. పేద విద్యార్థులు చదువుకోవడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జి.మణిమృదుల, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా కేటీసీ ఏజెంట్‌గా పనిచేసి బదిలీపై కార్పొరేట్‌కు వెళ్తున్న కృష్ణమోహన్‌ను ఏరియా జీఎం వీసం కృష్ణయ్య సత్కరించారు. సోమవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం రామస్వామి, కేటీసీ పీఓ గోవిందరావు, అధికారులు గిరిధర్‌రావు, నరసింహరాజు, జాకీర్ హుస్సేన్, తుకారం, రవికుమార్, మధుబాబు, పులి పూర్ణచందర్‌రావు, దిలీప్‌కుమార్, నాగేశ్వరరావు, రాందాస్, రామ్మూర్తి, సతీష్‌కుమార్, చిన్నయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం సింగరేణి ఇల్లెందు ఏరియా గుర్తింపు సంఘం ప్రతినిధులతో సోమవారం ఏరియా జీఎం వీసం కృష్ణయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో యూనియన్ బ్రాంచ్ సెక్రెటరీ నజీర్ అహ్మద్ పాల్గొని కార్మికుల సమస్యలను జీఎం దృష్టికి తెచ్చారు. అంజిరెడ్డి, రామదాసు, శారదదేవి, శ్యాంప్రసాద్, రాజారాం, ముస్తఫా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల వాటా జమ చేయండి

ఇల్లెందు: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటాను నేరుగా వారి ఖాతాల్లో జమ చేయాలని టీయూసీఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందులో జీఎం వీసం కృష్ణయ్యను టీయూసీఐ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. యాజమాన్యం లాభాల వాటా కాంట్రాక్టర్ల ఖాతాలో జమ చేయగా.. వారు జీఎస్టీ ప్రమాదం ఉందని కొర్రీ పెడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, భూక్యా రాజేశ్, రెడ్డిబోయిన గోపి, గుమ్మడి శివ, రవీందర్, శ్రీనివాస్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి..

కొత్తగూడెంఅర్బన్: నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, కంకర, మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్‌పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రా కామేశ్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్, కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు అక్రమ పద్ధతిలో రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక రీచ్‌ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్‌లు తెరవాలని, గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చేయాలని, బిల్లుతో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల విధులపై శిక్షణ



సుజాతనగర్: మాట్లాడుతున్న ఎంపీడీఓ భారతి



పాల్వంచరూరల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ

సుజాతనగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సుజాతనగర్ రైతు వేదికలో ఎంపీడీఓ బి.భారతి ఆధ్వర్యంలో పీఓ, ఏపీఓలకు మొదటి విడత శిక్షణ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన నియమాలను పాటించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ మొదలుకొని కౌంటింగ్ దశ వరకు అన్ని అంశాలు సున్నితంగా ఉంటాయని తెలిపారు. అందరూ సమయపాలన పాటించి ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పీఓ, ఏపీఓ విధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.కృష్ణప్రసాద్, ట్రైనర్ జహంగీర్ షరీఫ్ పాల్గొన్నారు.

పాల్వంచలో..

పాల్వంచరూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎంపీడీఓ కె.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పీఓ, ఏపీఓలకు శిక్షణ నిర్వహించగా.. ఎంపీడీఓ సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో శిక్షకులు సాయికృష్ణ, ప్రకాశ్‌రావు, ఎంపీఓ చెన్నకేశవులు, సుధాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సోమవారం జూలూరుపాడు ఆర్యవైశ్యకల్యాణ మండపంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ తాళ్లూరి రవి మాట్లాడుతూ.. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల విధులు, బాధ్యతలపై ట్రైనర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ బానోత్ జుంకీలాల్, ఎంపీఓ తులసిరామ్, ట్రైనర్లు సంపత్‌కుమార్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోడ్ పక్కాగా అమలు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ధన్‌సింగ్

ఇల్లెందురూరల్: స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిందని, కోడ్ పక్కాగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు చర్యలు ప్రారంభించాలని ఎంపీడీఓ ధన్‌సింగ్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పార్టీలకు సంబంధించిన జెండాలు, జెండా గద్దెలు, పార్టీ నేతల విగ్రహాలు బహిరంగంగా కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రం సమీపంలో పోస్టర్లు కూడా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల సంఘం ఆదేశాలను మాత్రమే పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు దొర్లినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీఓ చిరంజీవి, సూపరింటెండెంట్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి..

పాల్వంచరూరల్: రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ రాష్ట్ర సమితి నాయకులు ముత్యాల విశ్వనాథం కోరారు. మండలంలోని దంతలబోరు, నాగారం, బస్వతారకకాలనీ ఎంపీటీసీ నియోజకవర్గాల పరిధిలోని ముఖ్య కార్యకర్తల సమావేశం ఆయా గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకొస్తున్నారని తెలిపారు. సమావేశంలో విసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, ఎలంకి శివరావు, పాలేబోయిన వెంకటేశ్వరరావు, చంటి, రోశయ్య, నాగరాజు, కంటే గోవర్ధన్, శ్రీనివాసరావు, రంజిత్, సాయిలు, వెంకన్న, శ్రీను, సుందర్‌రావు, గోపాలకృష్ణ, జర్పుల మోహన్, జయరావు పాల్గొన్నారు.